జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం 5 అక్టోబర్ 2026
పేజీలు : 8



## ప్రతి కమ్యూనిస్టు మార్క్ - లెనిన్
# శిష్యులుగా ఎదగాలి

- మార్క్ - లెనిన్ లు మానవాతిత శక్తులు కాదు
- ప్రతి కమ్యూనిస్టు స్వీయ సాధన చేయాలి
- ముందడుగు వేయడమే మార్క్ స్ట్ ఆచరణ
- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు




**బోనకల్, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** వర్గరహిత సమాజాన్ని సాధించాలంటే ప్రతి కమ్యూనిస్ట్ మార్క్స్, లెనిన్‌ల ఉత్తమ శిష్యుడిగా ఎదగాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు అన్నారు. సమాజాన్ని - మిగతా3లో

# ధరాఘాతం..!

## ఇష్టానికి ధరలు పెంచి దోచుకుంటున్న వ్యాపారులు
## నిత్యావసర సరళ నియంత్రణ స్థిరీకరణ ఎక్కడ?
## మౌనంగా రోదిస్తున్న సామాన్య మధ్య తరగతి ప్రజలు
## ఆకాశానికి ఎక్కిన చక్కర..

పండక్కి పరమాన్నం వండుకోవడమేమో గానీ.. పప్పన్నానికీ తిప్పలు మొదలవుతున్నాయి. అడ్డగోలుగా పెరిగిపోతున్న ధరలతో సామాన్యుల బతుకులు అతలాకుతలం అవుతున్నాయి. పొద్దునలేవగానే ఉపయోగించే టూత్‌పేస్టు నుంచి వంటింట్లో బియ్యం, ఉప్పు, పప్పుల వరకు.. ఉదయమే తాగే టీ నుంచి టీవీల వరకు అన్నీ మరింత పిరం అవుతున్నాయి. ఇంటి బడ్జెట్‌ను తలకిందులు చేస్తున్నాయి. నిత్యావసరాలతోపాటు ఎలక్ట్రానిక్ పరికరాలు, గృహోపకరణాలు, వస్త్రాలు, ఫోన్లు, కార్లు.. ఇలా అన్నింటి ధరలు మరింత పెరగబోతున్నాయి. ఈ నెల నుంచే ఈ మోతమోగిపోనుంది. కొన్ని కంపెనీలు ఇప్పటికే ధరల పెంపును ప్రకటించగా.. మిగతా కంపెనీలన్నీ అదేబాటలో కసరత్తు చేస్తున్నాయి.




**నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రజా జ్యోతి:** ఎమి కొనేటట్టు లేదు... ఏమి తినేటట్టు లేదు... బచ్చులో... లచ్చన్న... అంటూ సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం వాపోతున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా నిత్యవసర వస్తువుల ధరలు సైతం అనూహ్యంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనం విలవిల్లాడేలా చేస్తుంది. బహిరంగ మార్కెట్లో వ్యాపారులు విచ్చలవిడిగా దోచుకుంటున్న పట్టించుకున్న నాధుడే లేకపోయాడు. వ్యాపారి చెప్పిందే క్వాలిటీ చెప్పిందే ధర, ముఖ్యంగా బియ్యం మొదలుకొని పప్పుల వరకు పామాయిల్ మొదలుకొని వేరుశెనగ, నువ్వుల నూనెల వరకు మార్కెట్లో ఏ క్షణానికి ఏ ధర ఉ టుందో ఎవరికీ అంతుపట్టని పరిస్థితి. పప్పుల విషయానికి వస్తే = గ్రేడ్ ధర వ్యాపారుల ఇష్టానికి నిర్ణయం అయిపోతాయి. తూనికలు, కొలతలు మోసాలకు అనివార్యంగా బలపుతున్న ప్రజానీకం పప్పు దినుసుల క్వాలిటీ విషయంలో కూడా తీవ్రంగా మోసపోతున్నారు. = క్వాలిటీ చెక్ చేయాల్సిన ఒక శాఖ ఎక్కడ పనిచేస్తుందో లేదో కూడా ఎవరికీ తెలియని పరిస్థితి. కిలో కందిపప్పు నంబర్ వన్ రకం అని = చెప్పి రూ.140కి ఒక దుకాణం యజమాని వద్ద తీసుకుంటే అదే నెంబర్ వన్ పేరు చెప్పి మరో దుకాణ యజమాని అదే కిలో కందిపప్పు రూ.120కి విక్రయిస్తున్న పరిస్థితి. ఇందులో నెంబర్ వన్ ఏదో అర్థం కాక కొనుగోలు దారులు అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బియ్యం ధరలైతే - మిగతా2లో



# గడప గడపకు సంక్షేమ ఫలాలు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 216 మంది లబ్ధిదారులకు రూ. 1,02,51,000 విలువ గల సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి

## మత్స్య సొసైటీ నుంచి ముగ్గురు శాశ్వతంగా తొలగింపు



- 314 మంది సభ్యులను తొలగించే కుట్రకు ఆజ్యంపోస్తున్నారు.
- సంఘం పై తప్పుడు ఆరోపణల పై న్యాయపోరాటం చేస్తా

# ధరాఘాతం!

-మొదటిపేజీ తరువాయి

అంత పట్టలేని పరిస్థితి. 25 కిలోల బియ్యం బస్తా ధర రూ. 1150 నుంచి మొదలుకొని రూ.1600 వరకు క్వాలిటీ బ్రాండ్ పేర్లు చెప్పి వ్యాపారులు దోచుకుంటున్నారు. ఆయిల్ ప్యాకెట్ల వ్యాపారం అయితే మరీ దారుణం ప్యాకెట్ పై ఆర్ఎంపీ ధర రూ.175, రూ.185, రూ.195 ఇలా ముద్రించి ఉంటే సదరు నూనె ప్యాకెట్ రూ.155, రూ.165. రూ.175 చొప్పున విక్రయాలు కొనసాగి స్తున్నారు. ఆది

కూడా 900 ఏంఎల్ ఉన్న ప్యాకెట్లు మాత్రమే, పామాయిల్ ధర సైతం వేరుశనగ, నువ్వుల నూనె, రిఫైన్డ్ అయిల్ ధరలతో పోటీపడుతున్న పరిస్థితి. అధికార యంత్రాంగం ధరల నియంత్రణ జోలికి పోకపోవడం ప్రభుత్వం ధరల స్థిరీకరణ ఊసెత్త కపోవడం వల్ల వ్యాపారులు తమ ఇష్టానికి దోచుకుంటున్నారు. ఇక చక్కెర విషయానికొస్తే ఒక కేజీ 90 రూపాయల నుంచి వంద రూపాయలు వరకు పలుకుతున్న చక్కర టీ తాగడానికి జంకుతున్న ప్రజలు

రోజుకు రూ. లక్షల మొత్తంలో విక్రయాలు సాగించే దుకాణాదారులు కొనుగోళ్లకు బిల్లులు ఇచ్చే పరిస్థితి లేనేలేదు. కొన్ని దుకాణా దారులు జవాబు దారితనం లేకుండా ప్రింట్ అయిన మరునాటికి చెరిగిపోయేలా ముద్రించబడే బిల్లులు ఇస్తారు అంటే ఆ వ్యాపారుల అసలైన టర్నోవర్ తెలుసుకోవడం గగనమే. జీఎస్టీ శాఖ కూడా అవేమి పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. ఈ పరిణామాలన్నీ సామాన్య, మధ్యతరగతి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన చెప్పక తప్పదు, ఇప్పటికైనా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిస్థితులపై అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సామాన్య తిరగతి ప్రజలు కోరుతున్నారు.

## గడప గడపకు సంక్షేమ ఫలాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గల తన నివాసంలో ఖమ్మం రూరల్, ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని 216 మంది లబ్ధిదారులకు ఒక కోటి 2 లక్షల 51 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 70 మంది, ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని 95 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని,పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సోసైటీ నుంచి ముగ్గురు శాశ్వతంగా తొలిగింపు.

## చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక అధ్యక్షుడు మహ్మద్ ఖాసిం.



**నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రజా జ్యోతి:** చెరువుమాధారం మత్స్య సోసైటీ సంఘం వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యులను సంఘం నుంచి శాశ్వతంగా తొలిగిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు మహ్మద్ ఖాసిం పేర్కొన్నారు. ఆదివారం సంఘం డైరెక్టర్లతో కలిసి విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఇటీవల సంఘం పై, తన వ్యక్తిగతంగా ఆసత్య ఆరోపణలు చేసి తన ప్రతిష్ట ను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోట్యా నాయక్ తన వ్యక్తిగత స్వాలభం కోసం తప్పుడు . ప్రచారం చేస్తున్నారని అన్నారు. చెరువు శిఖం కంటే ఎక్కువ గా 314 మంది సభ్యులు ఉన్నారని వారిని తొలిగించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయటం సబబు కాదన్నారు. సోసైటీ ని నమ్ముకుని జీవించే వారి పొట్ట కొట్టటం ఎంత వరకు సబబు అన్నారు.. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించారని...ఎన్నికలలో తమ పాలకవర్గం ఎన్నికైనట్లు తెలిపారు. పాలకవర్గం ను రద్దు చేయాలని కోరటం అవగాహాన రాహిత్యం అన్నారు. చేపల వేట విషయంలో పాలకవర్గం ఎక్కడా కూడ అవకతవకలకు పాల్పడలేదన్నారు. సభ్యుల నుంచి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేశారని ఆరోపణలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కొత్త సభ్యుల చేర్చుకున్నది తాను అధ్యక్షుడుగా ఉన్న సమయం కాదన్నారు. నా కుటుంబం పై వ్యక్తిగత ఆరోపణలు చేయటంతో తీవ్రంగా ఖండిస్తూ వారి పై పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. సోసైటీ కి విరుద్ధంగా వ్యవహరిస్తూ... తీవ్ర నష్టం చేస్తున్న పోల్తియా కోట్యా, తేజావత్ శ్రీను, యడవల్లి సైదులు లను సంఘం నుంచి శాశ్వతంగా తొలిగించాలని సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా వీరి పై న్యాయ పోరాటం చేస్తామన్నారు. 314 మంది మత్స్యకారుల జీవితాలతో ఆడుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో సోసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డైరెక్టర్స్ బోయిన బలరాం, బి.శేషయ్య, యం.కోటేశ్వరరావు, కె.తిరపయ్య లు ఉన్నారు.

# ప్రతి కమ్యూనిస్టు మార్క్స్ - లెనిన్ శిష్యులుగా ఎదగాలి

-మొదటిపేజీ తరువాయి



మార్క్స్ లంటే కేవలం కమ్యూనిస్టుగా చెప్పుకునే వారు సరిపోరని, నిరంతరం అధ్యయనం చేస్తూ సిద్ధాంతాన్ని ఆచరణలోకి తీసుకువచ్చే కార్యకర్తలు అవసరమని తెలిపారు. ఆదివారం బోనకల్ సీపీఎం కార్యాలయంలో "మంచి కమ్యూనిస్ట్ ఎలా ఉండాలి?" అనే అంశంపై స్టడీ సర్కిల్ నిర్వహించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా కొండలరావు మాట్లాడుతూ మార్క్సిజం పిడివాదం కాదని, సర్వకాల సర్వావస్థలలోనూ ఒక సామాజిక, తత్వ శాస్త్రమని, నిర్దిష్ట పరిస్థితులకు దానిని అన్వయించి మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు మొదటిగా లెనిన్ కృషి చేశారని వివరించారు.

మార్క్స్, లెనిన్‌లు మానవాతీత శక్తులు కాదని, స్వీయ సాధన ద్వారా ప్రతి కమ్యూనిస్ట్ కూడా వారి మాదిరిగా అద్వితీయమైన సైద్ధాంతిక అవగాహనను పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు. పరిస్థితులను అర్థం చేసుకుని, సిద్ధాంతాన్ని వాటికి అన్వయించి ఆచరించడంలో నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి కమ్యూనిస్టు స్వీయ సాధన చేస్తే తనను తాను అభివృద్ధి చేసుకోవడమే గాక మొత్తం మానవాళిని పట్టిపీడిస్తున్న జుగ్మతలకు మందులా పరిష్కారాలు చూపే కాగడానే మార్క్స్ సిద్ధాంతం అన్నారు. మార్క్స్ స్వయంగా పోరాటయోధుడని, అరుదైన విప్లవకారుడని, శ్రామికవర్గ విముక్తితో పాటు ప్రపంచ ప్రజానీకం విముక్తి కోసం సిద్ధాంతాన్ని రూపొందించేందుకు తన కుటుంబ, వ్యక్తిగత జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారని ఎంగెల్స్ చెప్పిన విషయాలను పల్లా కొండలరావు ప్రస్తావించారు.

చిన్న చిన్న విజయాలపై కేంద్రీకరించడం ద్వారా పెద్ద విజయాలను సాధించేందుకు అవి ఆయుధాలుగా ఉపయోగపడతాయని లెనిన్ ఆదేశించినట్లు కామ్రేడ్ స్టాలిన్ పేర్కొన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రతి చిన్న విజయాన్ని భవిష్యత్తులో సాధించాల్సిన పెద్ద విజయాలకు పునాదిగా మలచుకోవాలని సూచించారు.

మార్క్స్ సిద్ధాంతాన్ని అర్థం చేసుకోకుండా పడికట్టు పదాలతో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ, కార్యకర్తలపై పెత్తనం చేస్తూ, తమకు తామే నాయకులుగా, గొప్ప సిద్ధాంతవేత్తలుగా ప్రకటించుకునేవారు కమ్యూనిస్ట్ పార్టీలో "చీడ పురుగుల్లాంటి వారు" అని చైనాకు చెందిన ప్రముఖ మార్క్సిస్ట్ సిద్ధాంతవేత్త లీ షావ్ చీ చెప్పిన విషయాన్ని పల్లా కొండలరావు ప్రస్తావించారు. అలాంటి వారు సరైన సైద్ధాంతిక అవగాహన పెంచుకుని ఆచరణలో నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలు కూడా నిరంతరం అధ్యయనం చేసి, సైద్ధాంతిక అవగాహనను పెంచుకుని అలాంటి ధోరణులను ప్రశ్నించాలని, అలాంటివారిని పార్టీనుండి ఏరివేసి పార్టీని రక్షించుకోవాలని సూచించారు.

అదే సమయంలో మార్క్సిజాన్ని అవగాహన చేసుకుని త్యాగాలతో పార్టీ కోసం, ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న వారి సంఖ్య నేటికీ కమ్యూనిస్టుల్లోనే ఎక్కువగా ఉందన్నారు. అయితే ఆ స్థితితో సంతృప్తి చెందకుండా ప్రతి సభ్యుడు నిరంతరం తనను తాను సమీక్షించుకోవాలని, వ్యక్తిగతంగా ఎదుగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

లెనిన్ చెప్పినట్లు నూతన జీవన విధానాన్ని, నూతన సంస్కృతిని, నూతన సమాజాన్ని నిర్మించేందుకు నిరంతరం అధ్యయనం చేయడం, మెలుకువగా పరిస్థితులను గమనించడం, సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి ఆచరించడం, ఆచరణ ఫలితాలను సమీక్షించుకుని ముందడుగు వేయడమే మార్క్సిస్టు ఆచరణ అని పల్లా కొండలరావు అన్నారు. అలాంటి నిరంతర అధ్యయనం, ఆచరణ, స్వీయ సమీక్ష కలిగిన వారే మార్క్స్, లెనిన్‌ల ఉత్తమ శిష్యులుగా నిలవగలరని తెలిపారు.

ఈ స్టడీ సర్కిల్‌లో సీపీఎం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, సీఐటీయూ నేతలు గుగులోతు నరేష్, బోయినపల్లి వీరబాబు, కూచిపూడి మురళి, బొప్పాల రమేష్, కంసాని సూర్యప్రకాశ్రావు, బుర్గుల అప్పాచారి, బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, కుక్కల కోటేశ్వరరావు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, పొన్నం ఉపేందర్, చామర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం

## రెహానా కమల్



**సత్తుపల్లి అక్టోబర్04(ప్రజా జ్యోతి)** వార్డుల పరిశుభ్రతే ప్రధాన ప్రధాన లక్ష్యంగా,మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో విరాట్ నగర్ లో రోడ్డు కు ఇరువైపులా మొక్కలు పెరగడంతో గమనించిన మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ ఆదివారం జెసిబి సహాయంతో పూర్తిగా మొక్కలను తొలగించి, పరిశు భ్రపరిచినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకొని గెలిపించారు కాబట్టి వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని, సమస్యలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని, ఏ సమస్య ఉన్న కచ్చితంగా తీరుస్తామని వివరించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు గుడ్లూరు రవి,రాజు,విజయ్ ఉన్నారు.

## కామంచికల్ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటి...

**తీర్థాలలో మూడు కుటుంబాలకు పరామర్శ**



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ఇటీవల వ్యవసాయ కూలి పనులకు వెళ్లి వస్తుండగా.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కామంచికల్ గ్రామానికి చెందిన దొంతుసరుపు భారతమ్మ నివాసానికి వెళ్లి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే...ఆ ప్రమాదంలో గాయపడిన మరో 11 మంది కూలీలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ ఈ కుటుంబాలకు తన వంతు సహకారం అందిస్తూ.. ఉండగా నిలుస్తానని అభయం ఇచ్చారు.

తీర్థాల గ్రామంలో: ఇటీవలి కాలంలో వివిధ కారణాలతో చనిపోయిన బానోత్ శాంత, ఎస్ కే. అశ్వాన్, శీతల నాగరాజు ఇళ్లకు వెళ్లి.. వారి చిత్రపటాల వద్ద మంత్రి పొంగులేటి నివాళు లర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు ప్రతాపనేని రఘు, బోడా వెంకన్న, కిరణ్ కుమార్ నాయక్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బత్తినేని చారిటబుల్ ట్రస్ట్

# 73వ బీపీ, షుగర్ వైద్య శిబిరం విజయవంతం

**ఎముకలు, కీళ్ల సమస్యలకు అధునాతన చికిత్సలు**

**నొప్పిని నిర్లక్ష్యం చేయొద్దు**

**తొలిదశలోనే వైద్యులను సంప్రదించాలి**

**డాక్టర్ కొంగర రాకేష్**



**బోనకల్, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి, తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఆదివారం మండల కేంద్రంలోని ప్రకాశరావు భవన్‌లో నిర్వహించిన 73వ ప్రత్యేక బీపీ, షుగర్ వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొంగర సృజన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కొంగర రాకేష్ మాట్లాడుతూ ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా బీపీ, షుగర్ వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలను అభినందించారు. ఎముకలు, కీళ్ల సమస్యలకు ఆధునిక వైద్య విధానాలతో మెరుగైన చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మోకాళ్లు, తుంటి కీళ్ల మార్పిడి, ఆర్థ్రోస్కోపీ, ఫ్రాక్చర్లు, లిగమెంట్ గాయాలు, వెన్నెముక సమస్యలకు అధునాతన శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మోకాళ్ల నొప్పి, కీళ్ల వాపు, కదలికల్లో ఇబ్బందులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా తొలిదశలోనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రమాదాల్లో గాయాలు, ఫ్రాక్చర్లు సంభవించినప్పుడు స్వయంగా చికిత్స చేయకుండా నిపుణుల సలహా తీసుకోవాలని కోరారు. కొంగర సృజన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో మండల ప్రజలకు ఉచిత ఓపీ, ఉచిత ఎక్స్‌రే, రక్త పరీక్షల్లో 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ఎముకలు, కీళ్లు, కిడ్నీ తదితర వ్యాధులకు ఆరోగ్య శ్రీ వైద్య సౌకర్యం అందుబాటులో ఉందని, ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో సుమారు 100 మంది పేషంట్లకు బీపీ, షుగర్, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ టి. పవన్ కుమార్, డాక్టర్ కొంగర రాకేష్ వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, ఆర్ఎంపీ డబ్ల్యూఏటీవీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు చేతుల మీదుగా పేషంట్లకు మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు డాక్టర్ టి. పవన్ కుమార్, డాక్టర్ కొంగర రాకేష్‌లను క్యాంపు నిర్వహణ కమిటీ శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కొంగర సృజన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కొంగర పూర్ణచంద్రరావు, సీపీఐ మండల నాయకులు ఆకెన పవన్, మాతంగి శ్రీనివాసరావు, యంగల గిరి, జానకీపురం మాజీ సర్పంచ్ చిలకా వెంకటేశ్వర్లు, కొంగర సృజన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నిశిత, సిబ్బంది త్రివేణి, అపర్ణ, వెంకట్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బోనకల్ గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**బోనకల్ , అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** బోనకల్ గ్రామంలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు మండల విద్యుత్ ఏఈ తోకల మనోహర్ ఆదివారం విలేకరులకు తెలిపారు. బోనకల్ గ్రామంలో విద్యుత్ లైన్ల విస్తరణ పనులు (సోలార్) చేపట్టనున్నందున సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు శ్రీ దుర్గా పిక్చర్ ప్యాలెస్ (సినిమా టాకీస్ రోడ్డు) రోడ్డు నుంచి ఖమ్మం రోడ్డు బెంగళూరు బేకరీ వరకు, గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి, ఆటోమొబైల్ రాంబాబు షాపు (వత్సవాయి రోడ్డు) వరకు, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. బోనకల్ గ్రామ విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## పిఆర్‌టియు జిల్లా కమిటీలో మధిర ఉపాధ్యాయులకి కీలక పదవులు

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్ రంగారావు**

**జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఆర్ బ్రహ్మారెడ్డి**





మధిర ప్రజా జ్యోతి పిఆర్ టియు జిల్లా కమిటీలో మధిరకు చెందిన ఉపాధ్యాయులకు కీలక పదవులు లభించాయి. ఆదివారం ఖమ్మంలో పిఆర్ టియు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మధిర మండలం జడ్.పి.హెచ్.ఎస్ నిదానపురం హైస్కూల్లో పనిచేస్తున్న ఆర్ రంగారావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా యుపిఎస్ ఖమ్మంపాడు పనిచేస్తున్న ఆర్ బ్రహ్మారెడ్డి అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరిద్దరూ రెండేళ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగుతారు. మధిర మండల ఉపాధ్యాయులు ఆర్ రంగారావు ఆర్ బ్రహ్మారెడ్డిలకు పిఆర్టియు జిల్లా కమిటీలో సముచిత స్థానం ఇవ్వటం పట్ల పిఆర్టియు మధిర మండలశాఖ మధిర ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయులు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

**పంటలను కాపాడేందుకు చివరి తడికి నీటి విడుదల మంత్రి తుమ్మల వెల్లడి**

**లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు విద్యుత్ సరఫరా**

**రైతులు ఆందోళన చెందొద్దు..**

**నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి**

**సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ప్రత్యేక చర్యలు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే సాగు చేసిన పంటలను కాపాడేందుకు చివరి తడికి నీటిని విడుదల చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకు సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు విడుదల చేస్తున్నామని చెప్పారు. పంటలు ఎండిపోకుండా అవసరమైన నీటిని అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి జలాలను విడుదల చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సాగర్ ఆయకట్టుతోపాటు అశ్వారావుపేట, కొత్తగూడెం, పినపాక, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు కూడా అదనంగా నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఆయకట్టు,ప్రాజెక్టులకు నీరు పినపాక నియోజకవర్గంలోని తుమ్మల చెరువు ఆయకట్టుకు,అలాగే వైరా ప్రాజెక్టు,వెంగళరాయసాగర్ ప్రాజెక్టు, సింగభూపాలెం ప్రాజెక్టు, లంకాసాగర్ ప్రాజెక్టులకు కూడా గోదావరి జలాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఆయా ప్రాజెక్టులు, చెరువుల పరిధిలోని ఆయకట్టుకు నీరు అందించి సాగు చేసిన పంటలను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.లిఫ్ట్‌లకు విద్యుత్ సరఫరా పంటలను కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను వినియోగించుకుంటున్నామని తుమ్మల తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు కూడా విద్యుత్ సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. లిఫ్ట్‌ల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పొలాలకు అందించి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.సీఎం ఆదేశాలతో ప్రత్యేక చర్యలు తీవ్ర వర్షాభావ పరిస్థితులు, నీటి లభ్యతలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగు చేసిన పంటలను కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నీటిని విడుదల చేస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. రైతాంగం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంటల పరిరక్షణకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.నీటిని వృథా చేయొద్దు ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదావరి జలాలను రైతులు పొదుపుగా వినియోగించుకోవాలని తుమ్మల సూచించారు. నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుంటే మరింత విస్తీర్ణంలోని పంటలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే వేసిన పంటలకు చివరి తడి అందించడమే లక్ష్యంగా నీటి విడుదల చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. సాగర్ ఆయకట్టుతోపాటు పినపాక నియోజకవర్గంలోని తుమ్మల చెరువు ఆయకట్టు, వైరా,వెంగళరాయ సాగర్, సింగభూపాలెం, లంకాసాగర్ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టుకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల పంటలను కాపాడేందుకు నీటి విడుదలతోపాటు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు విద్యుత్ సరఫరా చేసి అన్ని విధాలుగా సహకరిస్తామని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షులుగా కొమ్ము శ్రీనివాసరావు

**అభినందించిన పి ఆర్ టి యు బోనకల్ మండల శాఖ**



**బోనకల్, అక్టోబర్ 4(ప్రజా జ్యోతి):** పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులుగా మండల పరిధిలోని మోటమర్రి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కొమ్ము శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఖమ్మం లో జరిగిన పిఆర్టియు ఖమ్మం జిల్లా కౌన్సిల్ లో జిల్లా కార్యావర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీనివాసరావు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ పదవిని నియమించినందుకు జిల్లా నాయకులకు అభినందించారు. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల కొమ్ము శ్రీనివాసరావును పి ఆర్ టి యు బోనకల్ మండలశాఖ అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభ'ను విజయవంతం చేయండి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాగి ముఖేష్ మాదిగ పిలుపు**



**బోనకల్ అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):** హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా అక్టోబర్ 6వ తేదీన నిర్వహించనున్న "మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభ"ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల అధ్యక్షుడు మాగి ముఖేష్ మాదిగ విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఎస్సీ రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణ కల నెరవేరిందని గుర్తుచేశారు. ఈ చారిత్రాత్మక విజయంతో లభించిన రిజర్వేషన్ వర్గీకరణ ఫలాలను అందుకోవడంలో మాదిగ విద్యార్థులు ఎప్పుడూ ముందువరుసలో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యా అవకాశాలు, హక్కుల సాధనే ధ్యేయంగా ఈ జాతీయ మహాసభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అక్టోబర్ 6న ఉదయం 10:00 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అంగన్వాడి కేంద్రాలకు కుర్చీలు కుక్కర్ వితరణ

**అందజేసిన సాస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ**

**దాతల ద్వారా పేద పిల్లలకు సాయం చేస్తున్నాము**

**సాస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మాలతి దాస్**



**బోనకల్, అక్టోబర్ 4(ప్రజా జ్యోతి):** మండల పరిధిలో గల చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు గల అంగన్వాడి కేంద్రం -xx కు అంగన్వాడి టీచర్ మర్సకట్ల మరియమ్మ అభ్యర్థన మేరకు అంగన్వాడి సెంటర్ కు సంబంధించిన పిల్లలకు బేబీ చైర్స్, గర్భిణీ బాలింతలకు కుర్చీలు అంగన్వాడికి అవసరమైన సామాగ్రి కొరకు సాస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారిని సుమారు ఒకటిన్నర సంవత్సరాల క్రితం అభ్యర్థించడం జరిగింది. అట్టి స్వచ్ఛంద సంస్థ ఆదివారం చిన్న బీరవల్లి అంగన్వాడి కేంద్రానికి అవసరమైన బేబీ చైర్స్ గర్భిణీలకు, బాలింతలకు కుర్చీలు, కుక్కర్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సాస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మాలతి దాస్ మాట్లాడుతూ... కొంతమంది ఉద్యోగస్తులు కలిసి ఈ సంస్థను ఏర్పాటు చేశామని వారి శాలరీ నుండి కొంతమంది దాతలు ద్వారా పేద పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలకు సేవ సహాయం చేస్తున్నామని తెలిపారు. పేద పిల్లల వివాహం నిమిత్తము కూడా ఆర్థిక సహాయం చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మర్సకట్ల మరియమ్మ సంజీవరావు, అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన పిల్లలు, తల్లిదండ్రులు, గర్భిణీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**స్కూళ్ల ఆధునికీకరణ, బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

**మెప్మా ద్వారా మధిర పట్టణంలో 10 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ**

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను హెచ్చరించారు. ఆదివారం ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, అధికారులు బాధ్యతగా, జవాబుదారీతనంతో ప్రజలకు సేవ చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సరఫరా విషయంలో అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్య వస్తే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మధిర నియోజకవర్గంలో 9 స్కూళ్లను ఆధునికీకరించి అన్ని సదుపాయాలతో మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దాలని 59 కోట్ల 67 లక్షల రూపాయలను మంజూరు చేశామని, ఆధునికీకరణ, సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేసి, విద్యార్థులకు త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిడ్జిల నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా పూర్తి చేసి రవాణా సౌకర్యాన్ని సులభతరం చేయాలన్నారు. బ్రిడ్జిల నిర్మాణం ఆలస్యమైతే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని 10,000 మంది మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి కల్పించేలా నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న పనుల్లో నైపుణ్య శిక్షణ ఇస్తే, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. రహదారుల విస్తరణ, వివిధ అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు పనులు వేగంగా సాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్తంభాల తొలగింపు పనులతో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. భూ రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రజా ఫిర్యాదులకు తావులేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం అన్నారు. రిసర్వే ప్రక్రియ తర్వాత రికార్డుల నమోదు జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు గడువులోగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు టీ. మధుసూదన్, వీ. మోహన్ రావు, సి ఈ గౌతం రెడ్డి, ఎస్ ఈ శ్రీనివాసా చారి, పీఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, తహశీల్దార్ సునీత ఎలిజబెత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' ఉచిత వైద్య శిబిరం

**149 మందికి ఉచిత హెపటైటిస్-బి టీకాల పంపిణీ**





**ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) అక్టోబర్:4** ఖమ్మం: కాలేయ సంబంధిత వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా "జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత హెపటైటిస్-బి టీకా మరియు లివర్ ఫైబ్రోస్కాన్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సునీల్ కుమార్ జంగాల (వీణ, ఐవీ) మరియు డాక్టర్ స్వాతి జంగాల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరానికి 149 మంది బాధితులకు ఉచితంగా వైద్య పరీక్షలు మరియు కన్సల్టేషన్ నిర్వహించి90 మందికి ఫైబ్రోస్కాన్ వ్యాక్సినేషన్ 59 మందికి ప్రాణాంతక హెపటైటిస్-బి నుండి రక్షణ కల్పించేలా ఉచిత టీకాలను (ఎదిరాపాస్త్ర దీజువాజ) అందించడం జరిగింది. సేవా దృక్పథంతో ఈ శిబిరంలో జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా టీకాలు కిట్లు మరియు వైద్య సేవలను ప్రజలకు ఉచితంగా అందించడం జరిగింది.

# మధిర టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నూతన మండల విద్యాశాఖ అధికారి చెరుపల్లి శ్రీహరి కి ఘన సన్మానం






**మధిర ప్రజా జ్యోతి** ఇటీవల నూతనంగా మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన చెరుపల్లి శ్రీహరి ని టీఎస్ యుటిఎఫ్ నాయకులు షేక్ నాగూర్ వలి, ఎ.వినోద రావు, బండారు నాగరాజు, మహ్మద్ రఫి, షేక్ ఇబ్రహీం ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మండల వనరుల కేంద్రంలో ఆదివారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ మాటూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా గత మూడు సంవత్సరాలుగా స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ ఎండిఎం సమర్థవంతంగా అమలు చేస్తూ, దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. భవిష్యత్తులో మండలంలోని అన్ని పాఠశాలల అభివృద్ధి కొరకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు పనిచేస్తారని ఆకాంక్షించారు. విద్యారంగ అభివృద్ధి కోసం టీఎస్ యుటిఎఫ్ సంఘం ఎప్పుడు ముందుంటుందని భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు మండల విద్యాశాఖ అధికారి చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ మధిర మండల విద్యాశాఖను మరింత బలోపేతం చేయుటకు తన శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లిపెన్సనర్ల సంఘం టాప్రా నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, యుటిఎఫ్ మండల కోశాధికారి బైర్ల చెన్నయ్య, ఎఫ్ డబ్ల్యు ఎస్ కన్వీనర్ మల్ల రాజు మండల కార్యదర్శులు పూట్ల కొండలరావు, షేక్.లాల్ అహ్మద్, చేదే రాణి, బొబ్బిళ్ళపాటి రమేష్ బాబు లంకా నాగేశ్వరరావు, దారిశెట్టి మహేంద్ర కుమార్, ఎస్ కృష్ణాంజనేయులు, కే శోభారాణి, ఈశ్వరి బాయి, దైవం భీమ శంకరరావు, స్వర్గం శ్రీనివాసరావు,పిడి సునీల్ కుమార్, వెంకట నరసయ్య, రాజారావు తదితరులు పాల్గొని నూతన విద్యాశాఖ అధికారికి శుభాకాంక్షలు తెలియజేశారు

# ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం కొనసాగుతుంది

పిఆర్సి విడుదల సిపిఎస్ రద్దు పై హామీ నిలబెట్టుకోవాలి

హెల్త్ కార్డు అమలుపై లోపాలను సరిచేయాలి

వేసవి సెలవుల్లో ఉపాధ్యాయ పదోన్నతులు , బదిలీలు చేపట్టాలి

పి ఆర్ టి యు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పిఆర్టియు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు అధ్యక్షతన ఆదివారం సంఘ కార్యాలయం లో ఘనం గా జరిగింది . ఈ సమావేశం లో ముందుగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు గత రెండు సంవత్సరాల సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా చర్చ అనంతరం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు . ఈ కౌన్సిల్ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం -నల్గొండ - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ సాచివేత ధోరణి ని ఖండిస్తున్నామని పి ఆర్ సి విడుదల సిపిఎస్ రద్దు పై ప్రభుత్వ పెద్దలు మాట నిలుపుకోకపోతే పిఆర్టియు ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు .రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల ఉపాధ్యాయుల నుండి గత నాలుగు నెలలుగా హెల్త్ కార్డ్స్ కోసం ప్రీమియం కట్ చేస్తున్నారు కానీ నేటికీ హెల్త్ కార్డ్స్ అమలు సక్రమంగా జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .అనారోగ్యంతో బాధపడుతున్న అనేకమంది ఉపాధ్యాయ ఉద్యోగులు హెల్త్ కార్డు అమలు కాక ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం హెల్త్ కార్డ్స్ లో లోపాలను సరి చేయాలని డిమాండ్ చేశారు . వేసవి సెలవుల్లో ఉపాధ్యాయ ప్రమోషన్లు బదిలీలు జరిగేలా కృషి చేస్తానని అన్నారు . ఎఫ్ ఆర్ ఎస్ అమలు తీరు , రేషనలై జేషన్ జీవో సవరణ ,ఎంఈఓ పోస్టుల భర్తీ ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టేలా ఆన్లైన్ వర్క్ తగ్గించేలా అధికారులకు సూచిస్తానని పేర్కొన్నారు . ఈ కౌన్సిల్ సమావేశం లో సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టీ జితేందర్ రెడ్డి , టీ నరేష్ , ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు , ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు మోత్కూరి మధు , యలమద్ది వెంకటేశ్వర్లు , ఆఫీస్ ఇంచార్జి కె వెంకట నరసయ్య , ఏఐ ఎఫ్ టి ఓ ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్ , పత్రిక ఉపసంపాదకులు కేవీ రమణ ,పత్రిక ఎడిటోరియల్ బోర్డు మెంబర్ జీవీ రమణ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి విజయ అమృత్ కుమార్ , ఆర్ బ్రహ్మారెడ్డి , టీ రత్నకుమార్ , జి సుజాత , కేజీబీవీ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ , సౌజన్య , అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు , రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు , పిఆర్టియు కార్యకర్తలు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు .

## 18 రోజులుగా మృత్యువుతో పోరాడి.. మృత్యుఒడిలోకి బాలుడు...

కుటుంబంలో ముగ్గురు మృతితో... గ్రామంలో విషాదచాయలు...







**నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రజా జ్యోతి:** పిల్లలతో కలుపు మందు తాగించి.. తాను తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన లో తండ్రి, కూతురు మృతి చెందగా... కుమారుడు నిఖిల్ 18 రోజులుగా మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచి..మృత్యుఒడిలోకి చేరాడు. ఘటన జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం గ్రామానికి చెందిన పుసులూరి శ్రీనివాస్ (44) గత నెల 16 వ తేదిన అప్పుల భారం తట్టుకోలేక..ఏపీ లోని ఎన్టీఆర్ జిల్లా. జగ్గయ్యపేట మండలం లోని గంద్రాయి లో కలుపు మందు పిల్లలకు తాగించి... తాను కూడ తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన లో అదే రోజు తండ్రి శ్రీనివాస్, కుమార్తె లాస్య (14) మృతి చెందిన విషయం విదితమే. కలుపు మందు తాగిన ఘటన లో కుమారుడు నిఖిల్ (11) ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ.. హైద్రాబాద్ లో చికిత్స పొందుతున్నాడు. గత రెండు రోజుల క్రితం పరిస్థితి విషమించటంతో ఖమ్మం లోని ప్రవేట్ హస్పిటల్ కు తీసుకొచ్చారు. చికిత్స పొందుతూ మృత్యువు తో పోరాడి ఆదివారం మృతి చెందాడు. రోధనలు, ఆర్తనాధాలతో విషాదచాయలు అలుముకున్నాయి. పెద్ద సంఖ్యలో బాలుడు అంత్యక్రియలు క న్నీటిసంద్రం నడుమ నిర్వహించారు. ముగ్గురు కోల్పోయిన శ్రీనివాస్

## ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి ఇండియా కూటమి



**ప్రజా జ్యోతి మధిర** ఆదేశానుసారం, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త కార్యాచరణ చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా ఈరోజు కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలైన సీపీఎం, సీపీఐ పార్టీలతో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది.దానిలో భాగంగా భారీ నిరసన ర్యాలీ 08-10-2026 న ఉదయం 10:00 గంటలకులి ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల ఆధ్వర్యంలో ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించబడును.కావున ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు,ప్రజాస్వామికవాదులు, యువతీ యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. మీ మీ మండలాల నుండి అన్ని భాగస్వామ్య పార్టీలతో కార్యాచరణ రూపొందించి, ప్రతి గ్రామం మరియు పట్టణం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాము.

## దివ్యాంగుల హక్కుల కోసం పోరుబాట.

**6న నేలకొండపల్లి లో పెద్ద ఎత్తున నిరసన.**

**టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య.**



**నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రజా జ్యోతి:** దివ్యాంగుల న్యాయమైన హక్కులను సాధించుకునేందుకు పోరుబాట తప్పదని టీడీ. జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ వెంటనే అందించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న కొత్త పెన్షన్స్ సత్వరమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. చట్ట సభలలో 5 శాతం రిజర్వేషన్ పై స్పష్టత ఇవ్వాలని కోరారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కు ప్రత్యేక చట్టం తేవాలని' కోరారు. దివ్యాంగుల న్యాయమైన డిమాండ్స్ ను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 6 న నేలకొండపల్లి లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల పోరుబాట కు రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని సూచించారు. కావునా దివ్యాంగులు ప్రతీ ఒక్కరూ హాజరై సత్తా చాటాలని సూచించారు.

## తక్షణ స్పందనతో తాగునీటి సమస్య పరిష్కారం

**బోర్ మోటార్‌కు మరమ్మతులు చేయించిన సర్పంచ్**



**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి** జక్కేపల్లి ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న తాగునీటి బోర్ మోటార్ కాలిపోవడంతో కాలనీవాసులకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న సర్పంచ్ లక్ష్మయ్య వెంటనే స్పందించి కాలిపోయిన మోటార్‌కు మరమ్మతులు చేయించారు. దీంతో బోర్ మోటార్ తిరిగి పనిచేయడంతో కాలనీవాసులకు తాగునీటి సమస్య పరిష్కారమైంది.ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే స్పందించి పరిష్కరించిన జక్కేపల్లి ఎస్సీ కాలనీ సర్పంచ్ లక్ష్మయ్యను కాలనీ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కిషోర్, గ్రామ సిబ్బంది మధు, కుమ్మరి, నరసింహారావు, గ్రామస్తులు కళ్లెం అంజిరెడ్డి, ప్రభాకర్‌గౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ ఈగలపాటి, నిమ్మల గురవయ్య, ఎల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మ రూరల్ మండలం రేషన్ డీలర్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

# సుధారాణి, వినోద్ కుమార్ లు ఎన్నిక...

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజు అనుబంధంగా ఖమ్మం రూరల్ మండలం గ్రామీణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం రూరల్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఖమ్మం రూరల్ మండలం గౌరవ అధ్యక్షులుగా ఎల్లంపల్లి యాదగిరి,అధ్యక్షులుగా గుడిసె సుధారాణి ,ప్రధాన కార్యదర్శిగా చెక్కల వినోద్ కుమార్, ఉపాధ్యక్షుడిగా కొమరబత్తిన బాలరాజు ,సహాయ కార్యదర్శిగా దండేల రవీందర్ ,కోశాధికారిగా శబాష్ కన్నా రెడ్డి, ప్రచార కార్యదర్శిగా లింగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బి దర్గయ్య ,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జానీమియా, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎల్లంపల్లి యాదగిరిలు హాజరై మాట్లాడారు. రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి నాయకోటి రాజు ఆధ్వర్యంలోని యూనియన్ ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. ఖమ్మం జిల్లాలో రేషన్ డీలర్ల సంక్షేమమే లక్ష్యంగా తమ సంఘం ముందుకు నడుస్తుంది అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుండి రావలసిన కమిషన్ను సకాలంలో అందే విధంగా కృషి చేస్తామన్నారు. రేషన్ డీలర్లకు



ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రేషన్ డీల్ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ రేషన్ డీలర్ల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు, మండలంలోని పలు గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లు మందటి వెంకటరమణ, నరసింహారావు, ఆంజనేయులు, లింగరాజు, సునీత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కురుమ జిల్లా నూతన కమిటీ ఎన్నిక







**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా నూతన కురుమ యువ చైతన్య జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కుందే వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు గా చెట్కూరి రజినీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్, అంబల సాయి నిఖిల్, జీవియం విఠల్, ప్రధాన కార్యదర్శి చిన్న రవ్వ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల గంగాధర్, నార్ల మల్లేష్ , కోశాధికారి కందూరి ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి అనిల్, కార్యదర్శి రెడ్డి మల్లేష్,చెట్కూరి ప్రణీత, సలహాదారులని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమల హక్కుల కోసం పోరాడాలని విద్యా, ఉపాధి ,రాజకీయంగా ఎదగాలని అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలతో పనిచేయాలని వారి వారసత్వని కొనసాగించాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే రవి కుర్మా, కన్వీనర్ కొండే శ్రీకాంత్ కురుమ వ్యవస్థాపకులు చెట్టె భాస్కర్, గంగాధర్, గర్గుల బాబు, ధరణి శ్రీను, కొండ మధు కురుమ సభ్యులు పాల్గొన్నారు.

## కవల శిశువుల వైద్యానికి రూ.45,400 ఆర్థిక సాయం

**బీద కుటుంబానికి అండగా నిలిచిన సమాజ సేవకుడు సీతలే రమేష్**

**బీర్కూర్ :** వర్ని మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన తిప్పరాం ఆనంద్ గౌడ్ కవల పిల్లలు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సమాజ సేవకుడు, సేవా కార్యక్రమాల్లో ముందుండే సీతలే రమేష్ స్పందించి ఆర్థిక సహాయం అందించారు. జలాల్పూర్ గ్రామానికి చెందిన స్నేహితులు సీతలే రమేష్‌కు విషయం తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించారు. తన వాట్సాప్ స్టేటస్ ద్వారా విషయం తెలియజేసి దాతల నుంచి నిధులు సేకరించారు. అనంతరం జలాల్పూర్ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ బంధువులకు రూ.45,400 నగదును అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తనవంతు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న సీతలే రమేష్‌ను గ్రామస్తులు అభినందించారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సమాజ సేవకుడు సీతలే రమేష్‌తో పాటు బుర్రా శంకర్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా సీతాయిపల్లి

**దుర్గామాత ఉత్సవాలకు ముస్లిం సర్పంచ్ రూ.15 వేల విరాళం**

**గాంధారి :** మతసామరస్యానికి ప్రతీకగా గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామం నిలుస్తోంది. కులమతాలకు అతీతంగా గ్రామస్తులు అన్ని పండుగలను కలిసిమెలిసి నిర్వహించుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో నిర్వహించనున్న దుర్గామాత ఉత్సవాలకు ముస్లిం సోదరుడైన గ్రామ సర్పంచ్ పఠాన్ అంజద్‌ఖాన్ ఆర్థిక సహాయం అందించి సోదరభావాన్ని చాటుకున్నారు.నవజవాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.